ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు : 10



# ప్రపంచంతో పోటీ పడాలి

ఏపిఎచ్ఎంఇఎల్ సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

# ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహాయానికి సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా వన మహోత్సవంలో భాగంగా "మామిడి మధుబన్" లో మొ క్కలు నాటిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో అత్యవసర పరిస్థితు ల్లో తక్షణ స్పందనకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని 24 గంటలు అప్ర మత్తంగా ఉండాలని ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. వన మహొత్స వం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్గూడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "మామిడి మధుబన్" లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఐపీఎస్, ము ఖ్య అతిథులుగా పాల్గొనగా, సెకండ్ బెటాలియన్ కమాం డెంట్ నితికపంత్, ఐపీఎస్, ఉ ట్నూర్ ...మిగతా 2లో



# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నేడు అధికారికంగా నిర్వహిం చ నున్న 79 వ స్వాతంత్ర్యది నోత్సవ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ము ఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా గురువారం సా యంత్రం ఆయన ఆదిలాబాద్ కు చేరుకున్నారు. జిల్లా కేంద్రం లోని పెన్ గంగ గెస్ట్ హౌస్ కు ప్రభుత్వ సలహాదారులు వచ్చి న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూల మొక్క అందించి ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం సంబధిత జిల్లా అధికారులతో జిల్లాలో సంక్షేమ అభివృద్ధి పనుల తీరు పై సమీక్ష నిర్వహించారు.



వార్తలో

# వార్షిక పాస్ సదుయాపాన్ని వాహనదారులు వినియో గించుకోవాలి

....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# ఎరువులకై అన్నదాతల వెతలు

యూరియా కోసం అన్నదాతలు బారులు తీరాల్సిన దుస్థితి చెన్నూరులో నెలకొంది. గత కొంత కాలంగా చెన్నూరు నియోజకవర్గంలో యూరియా కొరత ఏర్పడగా, గురువారం రోజున చెన్నూరు పాక్స్ సెంటరులో యూరియా అందుబాటులోకి రావడంతో యూరియా కోసం రైతులు ఉదయం నుండి సెంటరు వద్ద పడిగాపులు కాస్తూ, పాదరక్షలతో లైను ఏర్పాటు చేసి అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



వార్త 11లో



వార్త 2లో

# నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన నలుగురు అరెస్టు, రిమాండ్

# ప్రపంచంతో పోటీపడాలి

## ఏపిఎచ్ఎంఇఎల్ సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

## విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఏపిఎచ్ఎంఇఎల్) ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపిఎచ్ఎంఇఎల్ ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో, మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగా లను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపిఎచ్ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని, సంస్థలో పనిచేసే అధికారులకు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తామని, వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తా మని , స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని , రాష్ట్రాల ప్రగతికి దోహద పడవచ్చన్నారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలని, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలని, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని, కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచన లతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని భెల్ మాదిరిగా ఏపిఎచ్ఎంఇఎల్ పనిచేస్తుందని, థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసర మైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి చైర్మన్ మరియు ఎండి బలరామ్, ఏపిఎచ్ఎంఇఎల్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన నలుగురు అరెస్టు, రిమాండ్

## ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి


## 8 మంది పై కేసు నమోదు, నలుగురు అరెస్ట్

## నకిలీ పత్రాలు సృష్టించి బాధి తుని భూమిని కబ్జా చేసిన నిం దితులు

## తహసిల్దార్ ద్వారా నకిలీ ప్రభు త్వ ఉత్తర్వులు సృష్టి

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు, 14 (ప్రజా జ్యోతి)**

నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన నలుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్ కు తరలించి నట్లు ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నకి లీ డాక్యుమెంట్లు సృష్టించిన వారిలో మొత్తం ఎనిమిది మం ది పై కేసు నమోదు చేయగాన లుగురిని అరెస్టు చేసినట్లు ఆ యన పేర్కొన్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఈ నకిలీ పత్రాలతోనే ఓ బాధితుని భూమిని కబ్జా చేశారని, తహసిల్దార్ ద్వారా పొంది నట్లు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు సృష్టించారని పేర్కొన్నారు.సుంకరి వెంకటమ్మ, సుంకరి సంతోష్ (అరెస్టు)తాటి లక్ష్మణ్ (అరెస్టు), సుంకరి వంశీకృష్ణ (అరెస్టు), కిష్టన్న, రెహమాన్ ఖాన్, పవన్ నాయక్, శరత్ లు ఆదిలాబాద్ జిల్లాలోని మా వల మండలం సర్వే నెంబర్ 170 ప్లాట్ నెంబర్ 905 అసలై న యజమాని డి స్వామి ఫిర్యా దు మేరకు మావల పోలీస్ స్టే షన్ లో క్రైమ్ నెంబర్ 414/ 2025 కేసు నమోదు అయిందని ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో వివ రాలను వెల్లడించారు. 2013 సంవత్సరంలో సర్వేనెంబర్ 170 ప్లాట్ నెంబర్ 905 ను ప్రభుత్వం ఎమ్మార్వో ద్వారా బా ధితుడు అయినటువంటి డి స్వామికి కేటాయించింది. 201 5వ సంవత్సరంలో గ్రామపంచాయతీ నుండి బిల్డింగ్ పర్మి షన్ తీసుకోవడం జరిగింది. తదుపరి అనారోగ్య కారణాల వల్ల బాధితుడు ఎటువంటి భవన నిర్మాణం చేసుకోలేదు. 2021 సంవత్సరంలో ఎలాగై నా ఈ స్థలాన్ని కొట్టాయాలని దురుద్దేశంతో నిందితులు రెహ్మా న్ ఖాన్, పవన్ నాయక్, సుంక రి సంతోష్ అనే వ్యక్తులు తహసిల్దార్ ద్వారా తమకు కేటా యించినట్లు నకిలీ పత్రాలను సృష్టించి, అసలైన యజమాని ని స్థలం లోకి రానివ్వకుండా సుంకరి వంశీకృష్ణ సహాయంతో బెదిరింపులకు పాల్పడడం జరిగిందని తెలిపారు. పవన్ నా యక్, రెహమాన్ ఖాన్ అనే వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టిం చారని తెలిసినా సుంకరి సం తోష్ భార్య తన భార్య సుంకరి వెంకటమ్మ పేరిట రెండున్నర ల క్షల రూపాయలకు కొనడం జరి గింది. తదుపరి సుంకరి వెంకటమ్మ భర్త సుంకరి సంతోష్ అధి క ధరలకు కిష్టన్న అనే వ్యక్తికి అమ్మడం జరిగింది. ప్రస్తుతం కిష్టన్న పొజిషన్ లో ఉన్నాడు.



నిందితులు పక్కా పథకం ప్రకా రం కబ్జా చేయాలనే దురుద్దే శంతో నకిలీ పత్రాలను సృష్టిం చి ఆ నకిలీ పత్రాల సహాయం తో ప్లాటును విక్రయించి బాధి తునికి అన్యాయం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ ఘటనపై నకిలీ పత్రాలు సృష్టిం చిన కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని తెలి పారు. విచారణలో తాటి లక్ష్మ ణ్ అనే వ్యక్తి హౌస్ నంబర్లు, క రెంట్ బిల్లు రావడంలో డబ్బు లు తీసుకొని సహాయం చేసిన ట్టు తేలడంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తె లిపారు. బాధితులు ఎవరైనా నిర్భయం గా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించ వ చ్చని సరైన న్యాయం జరుగు తుందని తెలిపారు. ఈ పత్రిక సమావేశం లో మావల సీఐ క ర్రెస్వామి, ఎస్సై రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహాయానికి సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏఎస్పీ కాజల్ సింగ్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు బెటా లియన్ ఆవరణలో "మామిడి మధుబన్" పేరుతో ఏర్పాటు చేసిన విస్తృత మామిడి తోట లో మొక్కలు నాటి, పర్యావర ణ పరిరక్షణపై అవగాహన క ల్పించారు. కార్యక్రమ అనంత రం, బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వందమంది తో ఎస్డిఆర్ఎఫ్ (ఎస్ డి ఆర్ ఎఫ్) ఈ బృందం వరదల వంటి అత్యవసర









సం దర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్ష ణ పొందిన డెమోను తిలకిం చారు. అనంతరం రాపిడ్ యా క్షన్ ఫోర్స్ ద్వారా శాంతి భద్ర తల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తు ల రక్షణ తదితర అంశాలపై శి క్షణ పొందిన సిబ్బందిచేడెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ "జిల్లాలో అత్య వసర పరిస్థితుల్లో తక్షణ స్పం దనకు సిద్ధంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉం డాలని, వర్షాలు, వరదలు, వి పత్తుల సమయంలో వీరు ప్ర జలకు అత్యవసర సహాయా న్ని అందించాలని పేర్కొన్నా రు.



# జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రక్షాళన చేయాలి

## ఓఎంసిసి అధ్యక్షులు బొలిశెట్టి కిషన్



**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను ప్రక్షాళన చేయాలని ఓల్డ్ మంచిర్యాల్ క్రికెట్ క్లబ్ (ఓఎంసిసి) అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ అన్నారు. గురువారం పట్టణంలోని శివాజీ గ్రౌండ్లో గురు క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి .ఈ పోటీలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుముల నరేష్ ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో క్రీడా పోటీలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు క్రీడల కోసం అన్ని రకాల వసతులతో స్టేడియం నిర్మాణంకు శ్రీకరం చుట్టారని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కిషన్ మాట్లాడుతూ, జిల్లాలో హెచ్సీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఎచ్ సి ఏ అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరపాలని, ఈ విషయమై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురు అకాడమీ నిర్వాహకులు దుర్గాప్రసాద్, ఎం ఎ విజయ్, వివేక్, నాయకులు తుముల ప్రభాకర్, అమ్రోస్, ఎడ్ల మల్లేష్, ఎలుక శ్రీనివాస్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా , క్రికెట్ క్రీడాకారుల కోసం సుమారు 20 వేల విలువ చేసే మ్యాట్ ను సీనియర్ క్రీడాకారులు బొలిశెట్టి కిషన్, తూముల ప్రభాకర్ గురు అకాడమీకి అందజేశారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ వంతు సేవలను అందిస్తామని తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం. . .



**తాండూర్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి)**

తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అసిస్ కూమార్ మాట్లాడుతూ మనం కష్టపడి సంపాదించిన వాటికి విలువ,గుర్తింపు ఆర్థిక అక్షరాస్యతతోనే సాధ్యమన్నారు. నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు, మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు,రుణాలు,బీమా ఇన్సూరెన్స్ సదుపాయాల గురించి వివరించారు.బ్యాంకుల ద్వారా లభించే జన సురక్ష,పీఎం విశ్వకర్మ యోజన,ముద్ర,పీఎం జీవనజ్యోతి,అటల్ పెన్షన్ యోజన తక్కువ వడ్డీ,లాంటి రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన విధానంలో పొదుపు అనేది ఎంతో ముఖ్యమైందని పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాయిపూరి శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్,ఆకుతోట మల్లేష్,కామాని శ్రీనివాస్,లలిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. .

# ప్రమాదవశాత్తు గాయపడిన పశువుకు ప్రథమ చికిత్స.

**తాండూర్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి)**

తాండూర్ మండల్ ఐబీ లో ప్రమాదశత్తు గాయ పడిన కోడెకు మండల పశు వైద్యలు %ణతీ%. నరసింహ రావు. ఆదేశాల మేరకు ప్రతమాచికిత్స చేస్తున్న. పశు వైద్య సిబ్బంది. అన్నం మల్లేష్.దుర్గం కళ్యాణ్ స్థానికులు ఫోన్ చేయగా వెంటనే స్పందించి నా పశు వైద్య లకు మరియు వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు సహాయకులు రామగిరి. తిరుపతి. శ్రీధర్. శ్రీను. ఇలాంటి సంఘటన లు జారిగినప్పుడు స్పందించలని కోరారు. . .



# ఉత్తమ సింగరేణియన్ లకు సన్మానం

**జైపూర్:ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**







79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్టిపిపి నుండి ముగ్గురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా స్టోర్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ జోగు పర్శయ్యను ఉత్తమ సింగరేణియన్గా ఎంపిక చేశారు. ఆయనకు కోత్తగుడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్లో సింగరేణి సి ఎండి బలరాం,ఐ ఆర్ ఎస్ చేతుల మీదుగా సన్మానం జరగనుంది.అలాగే ఎస్టిపిపి స్థాయిలో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సివిల్ సూపర్వైజర్ కుమురం శ్రీనివాస్, కోల్ క్వాలిటీ విభాగానికి చెందిన క్లర్క్ ఎండి అమీనుల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. వీరిని ఎస్టిపిపిలో జరిగే వేడుకలో ఘనంగా సన్మానించనున్నారు.ఉత్తమ ఉద్యోగులను ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం కే. శ్రీనివాసులు అభినందించారు.అధికారులు, సహోద్యోగులు కూడా వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వతంత్ర సమరయోధుల త్యాగాలు స్మరించుకోవాలి

## .... త్యాగ వీరుల చరిత్రపై పుస్తకాలు రాయడం అభినందనీయం

## ...తాసిల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి టౌన్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి**

దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, ప్రతి ఒక్కరు అటువంటి మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి అయినా రాజేష్ పిహేల్వాన్ స్వయంగా రచించిన రెండు పుస్తకాలను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు బహుకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో సైతం పాల్గొని, నేడు తరగని అదే దేశభక్తితో ప్రజలందరూ దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొనేలా, ప్రతి ఒక్కరిలో దేశంపై అభిమానం కలిగేలా తన రచనలతో స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు. కాగా రాజేష్ పిహేల్వాన్ 19 సంవత్సరాలు ఆర్మీ జవాన్ గా దేశానికి సేవలందించి, కార్గిల్ పోరులో దేశానికి తన సేవలు అందించారు. అదేవిధంగా గత 16 సంవత్సరాలుగా సింగరేణి ఏరియాలోని ఎస్ అండ్ పిసి విభాగంలో విధులు నిర్వహిస్తూనే, ప్రజల్లో దేశం పై అభిమానం కలిగేలా రచనలు చేయడంతో పాటు స్వయంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలు అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనలోని దేశభక్తిని అక్షర రూపంగా మారుస్తూ, దేశభక్తి ఉట్టి పడేలా ఐదు పుస్తకాలు రచించాడు. నేడు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు తాను రచించిన ఐదు పుస్తకాలు నుండి రెండు పుస్తకాలు. బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతా కీ గోద్ మే అను తాను రచించిన రెండు పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ పిహేల్వన్ సతీమణి రాణి పాల్గొన్నారు.



# రాముని చెరువును కాపాడుకోవడంలో ప్రజలే ముందుకు రావడం సంతోషకరమైన విషయము

## రిటైర్డ్ రంగారెడ్డి జిల్లా జడ్జి రాజన్న



**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

చెరువును కాపాడుకోవడంలో ప్రజలే ముందుకు రావడం సంతోషకరమైన విషయమని రిటైర్డ్ రంగారెడ్డి జిల్లా జడ్జి రాజన్న అన్నారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న రాముని చెరువు పట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువు పరిస్థితి అధ్వానంగా మారినందున స్వచ్ఛంద పౌర సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రజలతో కలిసి శ్రమదానం ద్వారా పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ, దీనికి ప్రభుత్వం అండగా ఉండి అభివృద్ధి కోసం సహకరిస్తే బాగుండేదని, కానీ ఇక్కడ అధికారులు ఏమాత్రం కూడా చెరువు పట్ల శ్రద్ధ చూపడం లేదని ఇది చాలా బాధాకరమని అన్నారు. జిల్లా కేంద్రంలో ముఖ్యమైన అధికారులందరూ ఉన్నా కూడా, రాముని చెరువు చుట్టూ గల వాకింగ్ ట్రాక్ పునరుద్ధరించకపోవడం చూస్తే ప్రభుత్వ పనితీరు ఎంత దౌర్భాగ్యంగా ఉందో అర్థమవుతుందని, దీనికి పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్ వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే చెరువుల పట్ల అశ్రద్ధ వహిస్తున్నాయని కాబట్టి ప్రజలే చెరువులను కాపాడుకునే దిశలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్వచ్ఛంద పౌర సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ, నిరసన కార్యక్రమాలు వినతి పత్రాలు ఎన్ని ఇచ్చినా కూడా రాముని చెరువు పై చర్యలు తీసుకోవడానికి అధికారులకు చేతులు రావటం లేదని, సంబంధిత అధికారులకు ఎవరికీ కూడా సామాజిక బాధ్యత లేకుండా పోయిందని,అందుకోసమే ఎంతోమంది, సంస్థలు,వాకింగ్ చేసే ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న దున్నపోతు మీద వాన పడ్డ చందాన వ్యవహరిస్తున్నారని అన్నారు. పట్టణంలో ఉన్న ఈ రాముని చెరువు పట్ల బాధ్యతగల అధికారులు చర్యలు చేపట్టకపోతే, ఎలా అని అన్నారు .జిల్లాలో ఏ సమస్య ఉన్న సత్వరమే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో చెబుతున్నారని ఈ రాముని చెరువు యొక్క సమస్యను పట్టించు కోవాలని అన్నారు . పట్టణంలో కుటుంబంతో ప్రశాంతంగా ఒక పార్కుకు పోదామన్నా, ఒక చెరువు గట్టుకు పోదామన్నా అందుబాటులో లేని పరిస్థితి మంచిర్యాల పట్టణంలో దాపురించిందని, ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించకుంటే, ఇక్కడ అధికారు లు, ప్రభుత్వము అనే భావన ప్రజలలో ఏర్పడే ప్రమాదం ఉన్నదని అన్నారు .

# బిజెపి జిల్లా అధ్యక్షుడి పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

**జన్నారం,ఆగస్టు14(ప్రజాజ్యోతి)**

బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పై జన్నారం మండల కేంద్రంలో బుధవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల బిజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని జన్నారం మండల బిజెపి అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు అన్నారు.గురువారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనే వ్యక్తి పరిపాలనపై దృష్టి సారించాలి కానీ వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటి పైన దృష్టి సారించాలి కానీ వ్యక్తులపై వ్యక్తిగత దూషణలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. స్వర్గీయ రమేష్ రాథోడ్ తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఖానాపూర్ నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి రాష్ట్రంలో దుబ్బాక తర్వాత ఖానాపూర్ నియోజకవర్గాన్ని



అంతగా అభివృద్ధి చేశారని అన్నారు. ఇలాంటి వాక్యాలు ఇంకొకసారి చేస్తే బిజెపి పార్టీ ఊరుకునేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్, జిల్లా నాయకులు సంతోష్ నాయక్ ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకు, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాడుతుంది

ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు జెట్టి శంకర్ రావు, కాంపెల్లి సమ్మయ్య

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ మహాధర్నా

జి.ఎం శ్రీనివాస్ కు వినతి పత్రం

**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి పరిరక్షణకు , కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాడుతుందని , యాజమాన్యం మొండివైఖరి, నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు డిమాండ్ చేశారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అధ్యక్షతన గురువారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్దకు ఐఎన్టీయూసీ నేతలు, శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీగా తరలి వచ్చి మహాధర్నాను నిర్వహించారు. దీంట్లో ముఖ్య అతిథి గా పాల్గొన్న కేంద్ర ఉపాధ్యక్షులు, బెల్లంపల్లి రిజియన్ ఇంచార్జ్ కాంపెల్లి సమ్మయ్య నాయకత్వంలో కేంద్ర నాయకులు, ఐఎన్టీయూసీ శ్రేణులు కలిసి శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల కార్మికులతో మహా ధర్నాను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేస్తూ, తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించారు.



అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ యమ్. శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ధర్నా ఉద్దేశ్యం గురించి మాట్లాడుతూ, గత నెల 31 న మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలన్నారు. గని అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కార్మికులుఅండర్ గ్రౌండ్ లో పనిచేయలేక అనారోగ్యంతో అన్ఫిట్ అయిన కార్మికులకు ఉపరితలంలో వారికి తగిన జాబు ఇవ్వాలన్నారు ( సర్ఫేస్ సుటబుల్ జాబ్స్ ) ఇవాలన్నారు హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి స్వంత ఇంటి కల నెరవేర్చాలని, పెర్క్స్ ఇన్కమ్ టాక్స్ కు మినహాయింపును అధికారులకు ఇచ్చిన మాదిరిగా కార్మికులకూ వర్తింపజేయాలన్నారు . భూగర్భ గనుల ప్రారంభాన్ని భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వెంటనే చేపట్టాలని, సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశాలను మళ్లీ ప్రారంభించాలని, పాత క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్లు నిర్మించాలని, ప్రస్తుత బదిలీ విధానాన్ని రద్దు చేయాలన్నారు . అదేవిధంగా నూతన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, సింగరేణి ఆసుపత్రుల్లో నాణ్యమైన మందులు, డాక్టర్లు, సిబ్బంది నియమించాలని, 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించి చెల్లించాలని మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరో సారి అవకాశం కలిపించాలని,విజిలెన్స్ పెండింగ్ కేసులపై లోక్ అదాలత్ ను నిర్వహించాలని, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సదుపాయాలు టాయిలెట్లు, రెస్టరూంస్ మొదలైనవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ మహాధర్నా కార్య క్రమంలో కేంద్ర నాయకులు కలవేని శ్యామ్, వెంకట స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, శీలం చిన్నయ్య, మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, గోపాల్ రెడ్డి, చంద్ర మోహన్, మనోజ్, ప్రవీణ్, జగన్, యూనియన్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్నేవారు కోలవార్ ఆదివాసుల భూములను రక్షించండి మహాప్రభు.

**20 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను సాగు చేయకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. . .**

**తాండూర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

బోయపల్లి గ్రామానికి చెందిన మన్నే కుల వార్ ఆదివాసుల భూములను కొందరు నాయకులు వారి వద్ద నుండి లాక్కునేందుకు ప్రయత్నిస్తున్న ప్రయత్నిస్తున్నారని, వారి భూములు వారికి అందేలా




చూడాలని ట్రైబల్ ఎన్జీవో సభ్యురాలు దాసరి విజయ డిమాండ్ చేశారు, గురువారం తాండూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 20 సంవత్సరాల గా సాగు చేసుకుంటున్న ఆదివాసుల భూములపై కొందరు నాయకులు వారి యొక్క అధికార బలంతో వారి భూములు లాక్కుంటున్నారని, 2005వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలైనటువంటి మన్నే కులవార్ బోయపల్లి కి చెందిన 21మంది ఎస్టీ లకు మనిషికి ఎకరం చొప్పున ఇవ్వడం జరిగింది ,

## సిసిసి రాయల్ టాకీస్ నుండి షిర్కే చౌరస్తా వరకి వీధి లైట్స్ కి మారమ్మత్తులు చేయించి వెలిగేలా చూడాలి



**నస్పూర్ , 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సిసిసి రాయల్ టాకీస్ నుండి షిర్కే చౌరస్తా వరకి లైట్స్ వెలిగేలా చూడాలని డివైఎఫ్ఐ నస్పూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సందీప్ ,షాబుద్దీన్ కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్ కు డివైఎఫ్ఐ నస్పూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా మాట్లాడుతు, వీధి లైట్స్ వెలగక పోవటం వలన రోడ్ పైన నడుస్తూ వెళ్లే వారికి ఇబ్బందిగా ఉందని నెల రోజుల నుంచి వెలగకపోవడం చాలా బాధాకరమన్నారు. వేల రూపాయలు ఖర్చు పెట్టి లైట్స్ వెలగక నిరూపయోగంగా ఉన్నాయని , ఇప్పటికైన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని, లేని పక్షంలో కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తా మన్నారు.

# ఓహో వైష్ణవ తకురా ఫౌండేషన్ గో విజ్ఞాన పరీక్షలకు అందరు విద్యార్థులకు అవకాశం కల్పించాలి

**న్యాయవాది నటేశ్వర్ కొట్టే, రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం లీగల్ అడ్వైజర్**

**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



ఓహో వైష్ణవ తకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల సెప్టెంబర్ లో నిర్వహించే పరీక్షల్లో గోవిజ్ఞాన పరీక్షల కోసం అందరు విద్యార్థులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం లీగల్ అడ్వైజర్ న్యాయవాది నటేశ్వర్ కొట్టె బీజేపీ సీనియర్ నాయకులు కిశోర్ లు కోరారు .గురువారం మంచిర్యాల జిల్లా డిఇఓ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు . దీనిలో మొదటి నగదు బహుమతి ఒక లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50 వేలు , మూడవ బహుమతి 25 వేల రూపాయ లని, కావున దీనికి అందరూ అర్హులు, ఆహ్వానితులని కావున గోవిజ్ఞాన పరీక్షల కోసం అందరు విద్యార్థులకు అవకాశం కల్పించాలని మంచిర్యాల జిల్లా డిఇఓ కు విజ్ఞప్తి చేశారు .

## ఏరియా జనరల్ మేనేజర్ కు వినతి పత్రం. .

**తాండూర్ ఆగస్ట్ 14 (ప్రజా జ్యోత)**

నర్సాపూర్ గ్రామపంచాయతీ లోని నర్సాపూర్ గ్రామంలో మంగళవారం కురిసిన రాత్రి వర్షానికి కల్వర్ట్ లోని పైపులు కొట్టుకొని పోవడం వాటింటి బాగుచేయాలని మరియు రోడ్డు మరమ్మత్తులు చేయాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కి విన్నవించుకోవడం జరిగింది. తనుసానుకూలంగా స్పందించండి సమస్యను త్వరగా పరిష్కరిస్తారని గ్రామస్థులతో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోతుడుం దెబ్బ తాండూర్ మండల అధ్యక్షులు కుర్సెంగ బాబురావు గ్రామస్తులు సోయం పర్బత్ రావు, దిన్దర్షన్, శ్యామ్ రావు, బాదిరావు,జంగు,బొజ్జిరావ్,అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు..



# నూతన గ్రంథాలయ భవనం ఏర్పాటుకై వినతి పత్రం



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 14 ఆగస్ట్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రంథాలయ భవనం శితిలావస్థకు చేరుకుంది. పాత భవనం కావడం వల్ల ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు పెచ్చులూడి పడుతుంది. ఎప్పుడు ఎవరి మీద పడతాయో అని ఆందోళన చెందుతున్నారు. సరియైన సదుపాయాలు లేక మండలంలోని పాఠకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉన్నందున నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య గారిని కలిసిన బజార్హత్నూర్ యువకులు గురువారం ఆయన నివాసంలో విన్నపిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియజేసి త్వరలోనే నూతన భవనానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల యువకులు చైర్మన్ కు శాలువా తో ఘనంగా సన్మానించారు.

# భార్యపై హత్యాయత్నం కేసు లో భర్తకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

## మావలపోలీస్ స్టేషన్ లో కేసు

## పదిమంది సాక్షుల విచారణ

## కృషి చేసిన సిబ్బందిని అభినం దించిన జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (లో కేసు ప్రజా జ్యోతి)**

భార్యపై అత్యాయత్నం కేసులో భర్తకు ఐదు సంవత్సరాలజైలు శిక్షతోపాటు 1000 రూపాయ ల జరిమానా విధిస్తూ జిల్లా ప్ర ధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పు చెప్పారు. మావల పోలీస్ స్టేషన్ నమోదు అయి న ఈ కేసులో పదిమంది సాక్షు లను విచారణ జరిపి ఈ తీర్పు వెలువరించినట్లు మావల సి ఐ కర్రె స్వామి తెలిపారు. మావల సీఐ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 18-12-24 రోజున పిట్టల వాడ ఆదిలాబాద్ కి చెందిన జాదవ్ మహేష్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు తన తండ్రి జాదవ్ ఆనందరావు తన తల్లిని మ ద్యం తాగి వచ్చి అమ్మతో గొడ వపడేవాడని ఆ విషయంపై తన అన్న నచ్చి చెప్పేవారని, రోజువారి మాదిరిగానే మా నా న్న జాదవ్ ఆనందరావు ఉద యం 4 గంటల సమయంలో అమ్మను సుత్తితో తలపై కొట్టి తీవ్రంగా గాయ పరిచినాడని తెలిపారు. వెంటనే రిమ్స్ ఆసు పత్రికి తరలించి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్ఐ విష్ణువర్ధన్ కేసు నమో దు చేసి దర్యాప్తు పూర్తిచేసి కో ర్టు లో చార్జిషీటు దాఖలు చే యగా, కోర్టు డ్యూటీ అధికారి సిహెచ్ సంతోష్ 10 మంది సా క్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా పిపిఏపి రెహమాన్ కోర్టు కేసు ను వాదించగా నేరము రుజువై న కారణంగా జిల్లా ప్రధాన న్యా యమూర్తి కే ప్రభాకర్ రావు నే రస్తునికి ఐదు సంవత్సరంల క ఠిన కారాగార శిక్ష, వెయ్యి రూ పాయల జరిమానా విధిస్తూ తీ ర్పువెలువరించారనితెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కన బరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్ర త్యేకంగా అభినందించారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్రం లో భారీ వర్షాలు కురు స్తున్న సందర్భంగా జిల్లా యం త్రాంగం అప్రమత్తంగా ఉండా లి

## సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు వి డుదల

## ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి న ష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలి

## రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

వచ్చే 24 గంటలు మరింత అప్రమంతంగా ఉండాలని, రా ష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తు న్న సందర్భంగా జిల్లాయంత్రాం గం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి పారు. వరద సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపా యలు విడుదల చేసినట్లు పే ర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పై రె వెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తె లంగాణ చీఫ్ సెక్రెటరీ రామ కృ ష్ణారావుతో కలసి గురువారం సచివాలయం నుండి నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ లోజి ల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవిలు కలెక్ట రేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కో టి రూపాయలు విడుదల చేసి నట్లు తెలిపారు.ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల ని, సెలవులో ఉన్న అధి కారు లు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్ర మత్తంగా ఉం డాలనిపలు సూచనలు చేశా రు. వచ్చే 24 గంటలు మరిం త అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు కురుస్తాయని వా తావరణ శాఖ హెచ్చరికల నేప థ్యంలో జనజీవనానికి ఎలాం టి ఇబ్బంది, ఆటంకాలు కలగ కుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని ఆదే శించారు. భారీ వ ర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గు రించి మంత్రి కలెక్టర్ లను అడి గి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాం తాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు చేయడం జరిగింద ని అన్నారు.సెలవుల్లో వెళ్లిన అధికారులు, సిబ్బంది సెలవు లను రద్దు చేయాలని తెలిపా రు.భారీ వర్షాల వల్ల సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గా ను ఉమ్మడి పది జిల్లాలకు సీని యర్ అధికారులను ప్రత్యేక అ ధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.లో తట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాం తాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. లో లెవెల్ బ్రిడ్జీలు, కా జ్ వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీ రు నిల్వ కుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. సీజన్ లో వ్యా దులు , అంటువ్యాధులు ప్రబ ల కుండా చర్యలు తీసు కోవా లన్నారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ లో సంబధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయం తో ప్రపంచానికి తెలిసిన దేశ సైనిక శక్తి సామర్థ్యాలు

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

ప్రపంచ దేశాలకు మన భారత దేశం నాయకత్వం వహించే వి ధంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పయని స్తుందని ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు. ఇటీవల ఆపరేష న్ సింధూర్ విజయవంతానికి సూచికగా గ్రామ గ్రామాన పం డగ వాతావరణం లో తిరంగా ర్యాలీ జరుపుకోవాలని ఎమ్మె ల్యే పిలుపు నిచ్చారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగం గా





ఆదిలాబాద్ పట్టణంలో గు రువారం సాయంత్రం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ తో పాటు పలువు రు పార్టీ నాయకులు, విద్యా ర్థులు, పట్టణ ప్రముఖులతో క లిసి ఎమ్మెల్యే జాతీయ జెండా ను చేత పట్టుకొని పట్టణ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహిం చారు. ప్రజల్లో దేశభక్తి చాటేలా విద్యార్థిలు దేశ భక్తినినాదాల తో హెూరెత్తించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లా డుతూ అపరేషన్ సిందూర్ త ర్వాత ప్రపంచానికి భారతదేశ సైనిక శక్తి సామర్థ్యాన్ని చెప్ప డం జరిగిందన్నారు. 15 నిమి షాల్లోనే పాకిస్తాన్ లోని పలు స్థావరాలను నేలమట్టం చేసిన గొప్ప శక్తిగల సైన్యం మనది అ ని అన్నారు. పక్కనున్న ఉగ్ర దే శం పాకిస్తాన్ మాట్లాడిన మా టలకు, చేష్టలకు నిమిషాల వ్య వధిలోనే మన దేశం సమాధా నం చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లాలా ము న్నా, ఆకుల ప్రవీణ్, వేదవ్యా స్, దినేష్ మటోలియా, ధోని జ్యోతి, ముకుంద రావు, మ హేందర్, కృష్ణ యాదవ్, ముర ళీధర్ టాకరే, సుభాష్, దయా కర్, గణేష్, ఆదిత్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ పే చర్చ కార్యక్రమం

-దండుగా దండిగా కదులుదాం రండి

-కలాలు గళాలు గర్జించాలి

-కావాలి వర్సిటీ ప్రభుత్వం దిగిరావాలి

-మా న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలి

-విశ్వవిద్యాలయం కోసం విద్యార్థుల విజ్ఞప్తిని వినండి

-విశ్వ విద్యాలయ సాధన సమితి కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి



**బోథ్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో గురువారం సాధన సమితి ఆధ్వర్యంలో యూనివర్సిటీ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కోసం విద్యార్థుల విజ్ఞప్తిని ప్రభుత్వం వినాలని మా న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెరవేర్చని పక్షంలో ప్రతి పల్లె బిడ్డ పోరాటం చేసైనా సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ తొగరి భాస్కర్ , కళాశాల ప్రిన్సిపల్ హనుమన్లు , దీపక్ ,అరవింద్, విద్యార్థులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు గా ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**లక్ష్మణ చాంద, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు. గోపిక, రాధా, చిన్ని కృష్ణుడు వేషధారణలో చిన్నారుల ఆటపాటలతో పాటు ఉట్టి కొట్టడం, సాంప్రదాయమైన డ్యాన్సులతో చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. సాంప్రదాయమైన హిందూ సంస్కృతిని తెలపడానికి



ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పాఠశాల డైరెక్టర్లు నరేష్ రెడ్డి, రాజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునంద ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**నార్నూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి)**



ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరు గైన వైద్యసేవలు అందించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ కుడ్మే త మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని పనార్నూర్ గ్రా మంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, రికార్డులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చరణ్ దాస్, సత్య వ్వ, గణేష్ కుమారి, విలాస్, కైలాష్, పాల్గొన్నారు.

# తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటు చోరీకి నిరసన

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రె స్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో ఓటు చోరీ కి నిరసన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేసిన ఓటు చోరీ, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎ న్టీఆర్ చౌక్ లో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఓటు చోరీ చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె



దించేలా రాహుల్ గాంధీ చేస్తు న్న పోరాటానికి సంఘీభావం గా శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ కమిటీ నిరసనను చేపట్టింది. ఈ కార్య క్రమంలో మావల మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, కో ఆప్షన్ సభ్యులు రహీం ఖాన్, ఎన్ ఎ స్ యు ఐ మండల అధ్యక్షులు మర్సుకోల గౌతమ్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రె డ్డి, చారి, సమూలకాన్, రేండ్ల రాజన్న, అప్సర్ ఖాన్, గంగన్న, అలీమ్ ఖాన్, మహేందర్, అక్ష య్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గజానంద్ నాయక్



**నార్నూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి)**

ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు సుఖ శాంతులతో జీవించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంల, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మాజీ జెడ్పిటిసి బిరుజులాల్, చౌహాన్ యశ్వంత్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు, మాజీ ఉపసర్పంచ్ చౌహాన్ మహేందం పాల్గొన్నారు.

# చెట్టును ఢీ కొట్టిన జీపు..ఒకరి మృతి

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండల కేంద్రానికి స మీపంలో గురువారం తెల్లవా రుజామున జీపు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఇం గ్వే శ్రీధర్ (24) అనే యువకు డు మృతి చెందినట్లు గుడి హ త్నూర్ ఏఎస్ఐ రంగారావు తె లిపారు. ఆయన వెల్లడించిన కథనం ప్రకారం కోరుట్ల పట్టణా నికి చెందిన శ్రీధర్ జగిత్యాల జిల్లా మేడిపల్లి నుండి ఓ దిన పత్రికకు చెందిన పార్సిళ్లు తీసు కొని జీపులో అదిలాబాద్ జిల్లా కేంద్రానికి వస్తుండగా గుడిహ త్నూర్ మండల కేంద్రానికి స మీపంలో హిందుస్థాన్ దాబా ఎదురుగా జీపు అదుపుతప్పి చెట్టుకు ఢీకొననట్లు తెలిపారు. ఈ సంఘటనలో తీవ్రగాయాల పాలైన శ్రీధర్ క్యాబిన్ లో ఇరు క్కుపోయి ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి మృ త దేహాన్ని రిమ్స్ ఆస్పత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించిన ట్లు ఏఎస్ఐ రంగారావు వెల్ల డించారు.



# బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

## రీజినల్ మేనేజర్ రామచంద్ర రావు

**ఇచ్చోడ, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

బ్యాంకు ద్వారా అందించే సేవ లను ప్రతి ఒక్క పౌరుడు ఉప యోగించుకోవాలని రీజినల్ మేనేజర్ రామచంద్ర రావు తెలి పారు. జన సురక్ష కార్యక్రమం లో భాగంగా ఇచ్చోడ మండ లంలోని తలమద్రి గ్రామ పం చాయతీ ఆవరణలో ఆర్థిక అ క్షరాస్యత ఆధ్వర్యంలో నిర్వ హించిన జన సురక్ష కార్యక్ర మానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్ దమ్ తో కలి సి



హాజరయ్యారు. అకౌంటు దా రులు కేవైసీ చేసుకొని అకౌంట్ ను పునరుద్ధీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సామాజిక భద్రత బీమా పథకాలు ప్రతి ఒకరు చేయిం చుకోవాలని అన్నారు. సైబర్ క్రైమ్ మోసాలకు గురి కాకుం డా జాగ్రత్తలు పడాలని, అటు వంటి మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దన్నారు. ఫోన్ కు వచ్చే లింక్స్ ఏపీకే ఫైల్స్ ఓ పెన్ చేయకూడదని, ఓటిపి ఎ వరికి చెప్పవద్దని, అటువంటి రాంగ్ కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు స మాచారం అందించి జాగ్రత్తలు పడాలని వివరించారు. ఖాతా దారులు నామినీలను తప్ప కుండా పెట్టు కోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఆర్బిఐ సిబ్బంది విజయ్, సునీల్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ వర్ని సంతోష్, అర వింద్ గౌడ్, ప్రసాద్, ఎస్బిఐ సి ఎస్ పి షఫీ , గ్రామ పెద్దలు మ హిళలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పించడమే ఎస్ వి ఈ పి ఉద్దేశం

## డిఆర్ డిఏ అడిషనల్ డిఆర్ డిఓ జాదవ్ గోవింద రావు

## ముగిసిన ఎస్ విఈపి మెన్ సి ఆర్ పిలకు శిక్షణ



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**

క్షేత్రస్థాయిలో జీవనోపాదుల ను గుర్తించి గ్రామీణ ప్రాంతాల లోని నిరుపేద స్వయం సహా యక సంఘాలకు స్వయం ఉ పాధి, జీవనొపాదులు కల్పించ డమే ఎస్వీఈపి ముఖ్య ఉద్దేశ మని డిఆర్డిఏ అడిషనల్ డి ఆ ర్ డి ఓ జాదవ్ గోవిందరావు అన్నారు. గత ఏడు రోజుల నుంచి ఎస్ వి ఈ పి బోథ్ బి ఆర్ సి క్లస్టర్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్ హత్నూర్, మెడిగూడి, క్లస్టర్ పరిధిలోని మేడ్ సి ఆర్ పి లకు గత ఏడు రోజుల నుంచి నిర్మల్ జిల్లా సా రంగాపూర్ మండలంలోని దు ర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో శిక్షణ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా అడిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు మాట్లాడు తూ గత ఏడు రోజుల నుంచి ఇచ్చిన శిక్షణను ఇష్టపడి, కష్ట పడి పనిచేసి సంఘంలోని పేద నిరుపేద మహిళలను గుర్తించి గ్రామాలలో కావలసిన జీవనో పాదుల సర్వేను పూర్తి చేసి గ్రా మీణ ప్రాంతాలలో ట్రేడ్ ఇన్, ట్రేడ్ అవుట్, ఆ గ్రామానికి సం బంధించిన పటం వేసి గ్రామం లో నివసిస్తున్న ప్రజలకు ఆ గ్రా మంలో అందుబాటులో ఉన్న వ్యాపార వివరాలు సేకరించా లని, ఆ గ్రామాలలో దొరకని వస్తువు ల కోసం ఈ గ్రామానికి ఎన్ని కి లోమీటర్లు వెళ్తున్నారో పూర్తిగా విశ్లేషించాలని సూచిం చారు. అదే గ్రామంలో ఉన్న పే ద,నిరుపేద మహిళలకు ఎస్ వి ఈ పి బ్యాంకు లింకేజీ, స్త్రీని ధి రుణాలత గ్రామీణ ప్రాంతా ల్లో నివసిస్తున్న నిరుపేద మహి ళలకు ఆర్థిక తోడుపాటు అం దించి ప్రతి మహిళను వ్యాపా రులుగా తీర్చే గురుతర బాధ్య త సిఆర్పిలపై ఉంటుందని అ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్ టి కులాలలో చాలా మంది నిరుపేద మహిళలు ఉ న్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవసరమన్న జీవనొ పాదాలను గుర్తించి, జీవనపాధికి అర్హత ఉన్న మహిళ లకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. నిర్మల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గో పాల్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు నుంచి తీ సుకుంటున్నా రుణాల ఆర్థికం గా బలోపేతం బాధ్యత సీసీలు వివోఏ లపై ఉందని అన్నారు. అనేక సంఘాలు బ్యాంకు నుం చి రుణాలు తీసుకొని తిరిగి స క్రమంగా రి పేమెంట్ చేయడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో కేవలం సంఘాలు రుణాలు తీ సుకోవడానికి మాత్రమే ఏర్పా టు చేస్తున్నారని, పంచ సూత్రా లు పాటించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న సిఆర్పిలకు ప్ర తి గ్రామ సంఘానికి సమావేశా లు, ప్రార్థన, పరిచయాలు, పొ దుపులు, అంతర్గత అప్పులు వసూలు చేయడం, తిరిగి అ ప్పుకు ఇవ్వడం, పుస్తక నిర్వ హణ, ఈ పంచ సూత్రాలు ప్రతి సంఘానికి రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈ బ్యాంకులో అ యినా ఇవ్వకపోతే తనకు ఫి ర్యాదు చేయాలని అన్నారు. నిర్మల్ జిల్లా ఇండస్ట్రియల్ మే నేజర్రె నర్సింహారెడ్డి మాట్లాడు తూ మైక్రోస్మాల్ పై అవగాహన కల్పించాలని, నిర్మల్ జిల్లాలో ఎవరైనా ఇండస్ట్రియల్ పెట్టే వారు ఉంటే కావలసిన పరి క రాలు గ్రా మెటీరియల్ గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడలభిస్తాయి అని అన్నారు. గ్రామీణ ప్రాంతా లలో 20 లక్షల వరకు అప్పుతీ సుకున్న స్వయం సహాయక సంఘ సభ్యులు వారు నివసిం చే ప్రాంతాలలో రకరకాల భిన్న మైన గిరిజన మహిళలు, ఉత్ప త్తి ఆహార పదార్థాలకు రాబో యే రోజుల్లో భారీగా డిమాండ్ ఉంటుందని అన్నారు. ఈ శిక్ష ణ కార్యక్రమంలో బోథ్ ఎస్వి ఇ పి ఎ పి యం గణేష్ పవర్, ఉట్నూర్ ఎస్ వి వి పి బ్లాక్ ఏ పీఎం మాధవ్, టిఓటి ట్రేట్కనర్లు మాళవిక మౌనిక, రాధిక, ఎన్ ఐఎంఎస్ఎం ఈ ప్రాజెక్టు మేనే జర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి వృద్ధ మహిళ స్వయం సహాయక సంఘం

### నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలో ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం జెఏసి రాష్ట్ర అధ్యక్షులు కే గంగాధర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**



ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమా లు అమలులో భాగంగా తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ల క్ష్యం మేరకు సంఘాలలో చే ర్పించి కోటి మంది మహిళల ను కోటేశ్వర్లు చేయడమే ప్ర భుత్వ లక్ష్యంగా సెర్ప్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఆదేశాను ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సంఘం బయట ఉన్న ప్రతి ఒక్క మహి ళలను సంఘంలో చేర్పించాలి. 14 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న కిషోర్ బాలికలతో నూతన సంఘాలు ఏర్పాటు చేయాలి. 60 సంవత్సరాలు పై బడిన మహిళలతో వృద్ధ సం ఘాలు ఏర్పాటు చేయాలి. పె న్షన్ పొందుతున్న ప్రతి విక లాంగులతో నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశా లు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని నిజా మాబాద్ జిల్లా ఎర్గట్ల మండ లం ఏపీఎంగా విధులు నిర్వహి స్తున్న తెలంగాణ సెర్ప్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కే గంగాధర్ రెడ్డి రాష్ట్రంలోనే మొట్ట మొద టిసారిగా నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలో గురువారం అమ్మ వృద్ధ మహిళా సంఘం ఏర్పాటు చేసి తెలంగాణ రా ష్ట్రానికి సెర్ప్ ఉద్యోగులకు ఆ దర్శంగా నిలిచారు. మొట్టమొ దటి రాష్ట్రంలోనే వృద్ధ మహి ళా సంఘాన్ని ఏర్పాటు చేసిన గంగారెడ్డిని సెర్ప్ ఉద్యోగులు అభినందించారు.

# అంబేద్కర్ వర్శిటీ డిగ్రీ, పీ.జీ ప్రవేశ గడువు పెంపు

### రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చె ల్లింపుకు చివరి తేదీ ఆగష్టు30

ఆదిలాబాద్, బ్యూరో ఆగష్టు 14, ( ప్రజా జ్యోతి)

డా. బి. ఆర్. అంబేద్కర్ సా ర్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సు లు, పీ.జీ (ఎం.ఏ/ ఎం.కాం/ ఎం.ఎస్సీ, ఎం.బీ.ఏ) కోర్సులు, బి.ఎల్ఐఎస్ సి, ఎం.ఎల్ఐఎ స్ సి, డిప్లొమా, పలు సర్టిఫికె ట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను చివరి తే ది ఆగష్టు 30 వరకు పొడిగించి నట్లు విశ్వవిద్యాలయ అధికా రులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో 2023- 24, 2024-25 విద్యా సంవత్స రాల్లో డిగ్రీ లో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థులు లేదా అంత కు ముందు చేరిన డిగ్రీ / పీ.జీ విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూ డా ఆగష్టు 30వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్ లో చెల్లించాలని పేర్కొన్నారు. 20 16 నుండి 2024 విద్యా సంవ త్సరాలలో ఆయా కోర్సుల్లో చే రి సకాలంలో ట్యూషన్ ఫీజు చె ల్లించలేక పోయిన వారు కూ డా ఈ అవకాశాన్ని ఉపయో గించుకొని ఆగస్టు 30, 2025 తేదీలోపు నెట్ బ్యాంకింగ్ / క్రె డిట్ / డెబిట్ కార్డ్ లేదా ఆన్ లైన్ సెంటర్ల ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించాలని సూచించా రు. పూర్తి సమాచారం, ఆన్ లై న్ లో నమోదు తదితర అంశా లపై సందేహాలుంటే సమీపం లోని అధ్యాయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వ వి ద్యాలయ హెల్ప్ డెస్క్ నంబ ర్లు: 040-23680 222 /333 / 444 / 555, టోల్ఫ్రీ నెం. 180 05990101 లో సంప్రదించ వ చ్చని సూచించారు. పూర్తి వివరాల కోసం %ఝఝఝ.ఎతీఖుశీ బశీఅశ్రీఱఅవ.ఱఅ% లేదా %ఝఝఝ.ఎతీ ఖశీబ.ఖఎ.ఱఅ% లో సంప్రదించాల న్నారు.

# నేడే 79 వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముస్తాబు అయిన ప్రభుత్వ కా ర్యాలయాలు

### ఆదిలాబాద్ కు చేరుకున్న ప్ర భుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 14, (ప్రజా జ్యోతి)**



దేశ వ్యాప్తంగా నేడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు జరగనున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలన్నీ సిద్ధం చేశా రు. అధికారులు ప్రభుత్వ కా ర్యాలయాలను ఇతర ఉత్స వాలు జరిపే స్థలాలను సర్వం సిద్ధం చేశారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టి న అభివృద్ధి, సంక్షేమ పథకాల ను ప్రదర్శనలు ద్వారా వివరిం చే స్టాళ్లను సైతం ఏర్పాటు చే సేందుకు సిద్ధమయ్యారు. జిల్లా కలెక్టరేట్లు విద్యుద్దీకరణతో పా టు మంచి రంగులు దిద్ది ము స్తాబు చేశారు. పోలీస్ గ్రౌండ్ ల న్ని సిద్ధం చేశారు. త్రివర్ణ పతా కాలను ఎగుర వేసేందుకు గద్దె లు సైతం సిద్ధం చేశారు. వివిధ పార్టీల నాయకులు సంఘాలు నాయకులు వారి కార్యాలయా ల వద్ద కూడా ఏర్పాట్లు చేశా రు. అదిలాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే స్వాతంత్ర దినోత్స వం వేడుకలకు ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గురు వారం సాయంత్రం ఆదిలాబాద్ కు చేరుకున్నారు. ఉదయం 9.25 గంటలకు ఆయన పోలీ స్ పరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినో త్సవం సందర్భంగా త్రివర్ణ ప థాకాన్నిఎగురవేయనున్నారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించబడే సాంస్కృతిక కా ర్య క్ర మా ల ను తిలకిస్తారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారు. ఈ సం దర్భంగా విశిష్ట సేవలు అందిం చిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఇ తరులకు అవార్డులు ప్రధానం చేస్తారు. అనంతరం వివిధ ప్ర భుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలిస్తా రు.



# సౌర విద్యుత్ కు ప్రభుత్వ భవనాల పరిశీలన



బోథ్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలో ని సౌరవిద్యుత్ ఉత్పత్తికి అనువైన పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాల ను గురువారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. అలాగే కొలతలు తీసుకునే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహమ్మద్ హుస్సేన్, ఎంపీ ఓ అతుల్ కుమార్ , ఈసీ మధుకర్, ఎఫ్ ఎ, రాజశేఖర్, బిల్ కలెక్టర్ లు మని, ఫహీం లు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీగా చాట్ల అశోక్ నియామకం

## నియమించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్



మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

సింగరేణి కార్మిక యూనియన్ బలోపేతం కోసం, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజెస్ బోర్డ్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ గురువారం శ్రీరాంపూర్ ఏరియాలో స్పోర్ట్స్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న చాట్ల అశోక్ ను యూనియన్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, యూనియన్ అభివృద్ధి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో చాట్ల అశోక్ తో పాటు ఇతర నాయకులు ఎవరైనా పనిచేయాలని అని సూచించారు. నూతనంగా నియమితులైన చాట్ల అశోక్ మాట్లడుతూ , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని , తనను నియమించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ కు, ఈ బాధ్యత నాకు దక్కడానికి కృషి చేసిన కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావుకు , కేంద్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ కోశాధికారిగా ఎన్నికైన కామిని శ్రీనివాస్‌కు సన్మానం



మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

మంచిర్యాల పట్టణం లోని జన్మభూమి నగర్ లో ఇటీవల జిల్లా మెడికల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం లో మంచిర్యాల పట్టణానికి చెందిన కామిని శ్రీనివాస్ కోశాధికారి గా ఎన్నికైన సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కామిని శ్రీనివాస్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని అలగే బీసీ ఉద్యమానికి చేయూత అందిచాలని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ఈ సందర్భంగా కోరారు. సన్మాన గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ల్యాబ్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి గా అవకాశం కల్పించిన జిల్లా కార్యవర్గానికి ధన్యవాదములు తెలిపారు .తనను గుర్తించి సన్మానించిన బీసీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బీసీ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, కొత్త కొండ రమేష్, రాజన్న చారి, తిరుపతి లు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ సమస్యనుపరిష్కరించాలని అధికారులకు వినతి. . .

## వర్షం వస్తే జలమయం అవుతున్నబోయపల్లి ఎస్సీ కాలనీ.

### అధికారులకు వినతి పత్రం అందజేసిన ఎస్సీ కాలనీ ప్రజలు



తాండూర్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి

బోయపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు తహసీల్దార్ జోష్ణ, ఎంపీడీవో శ్రీనివాసు గురువారం వేరువేరుగా స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు వరద నీరు ఇండ్లలోకి చేరి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న ఒర్రెను భూమి యజమానులు పూడ్చేశారని అన్నారు. పచ్చిమం వైపున్న కాలువ తిరిగి నిర్మించాలని కోరారు.వర్షపు నీరు, వరద నీరు, మురుగు కాలువల నీరు జాతీయ రహదారి అధికారుల తప్పిదం వల్ల ఎస్సీ కాలనీ జలమయం అవుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ జలమయం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, కాలనీవాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ , ఇన్సూరెన్స్ సౌకర్యలను కల్పించాలి

### పని గంటలను పెంచే 282 జీవోను రద్దు చేయాలి

### ఈనెల 20 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలి

### టియుసిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్

మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సౌకర్యలను కల్పించాలని, పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని,ఈనెల 20 న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని టియుసిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ కోరారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా గురువారం హమాలీ కార్మికుల సమావేశంను నిర్వ హించి కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, హమాలీలకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్ సివిల్ సప్లై ఎఫ్ సీఐ ప్రభుత్వ ప్రైవేట్, గోదాం ,ఎయిర్ హౌస్, ఆర్టిసి, ట్రాన్స్పోర్ట్ బజార్ (హమాలి) కార్మికులు వీరిని కొన్ని ప్రాంతాలలో జట్టు మూట కలాసి హమాలి దడవాయి లాంటి పేర్లతో పిలుస్తారని, వీరికి పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు రూపొందించక పోవడం కార్మికుల పైన పాలకవర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉన్నదో అర్థమవుతున్న దన్నారు .ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలలో హమాలి కూడా ముందు న్నారని, తెలంగాణ రాష్ట్రం 2014 లో ఏర్పడిందని, ఆనాటి నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి హమాలీ కార్మికుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు ఎమ్మెల్యే లకు అధికారులకు వద్దకు తీసుకువెళ్లిన నేటి వరకు ఏమాత్రం చట్టాలను చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపడం లేదన్నారు. గత ప్రభుత్వాల వెలుగులో నేటి రేవంత్ రెడ్డి సర్కారు కూడా నడుస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం అసంఘటితరంగా కార్మికుల సమస్యల అధ్యయనం కోసం అమృతసేన్ కమిషన్ ను నియమించిందని, ఈ కమిషన్ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2008 లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర కార్మికుల స్థితిగతులు పరిశీలించి రూల్స్ రూపొందించుకోవాలని సూచనలు చేసి 17 ఏళ్లు గడుస్తున్నా వీరిపై కన్నెత్తి చూడకపోవడం బాధాకరమన్నారు.పొద్దంతా మూటలు మోసి పనిచేసిన పూట గడవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో పాటు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 282 జీవోను తెచ్చి పని గంటల మోపుతుందని దీని రద్దు చేయాలని కోరారు. కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ,ఇన్సూరెన్స్ పెన్షన్ కనీసం 9 వేలు ఇవ్వాలన్నారు .ఈ నెల 20న జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించా లని పిలుపునిచ్చారని ఈ పిలుపులో అధిక సంఖ్యలో హమాలీ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పొట్టల. మల్లేష్. హమాలీ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య. నరేష్. తిరుపతి రాజు. మహేష్. కొమురయ్య. పాల్గొన్నారు.



# వార్షిక పాస్ సదుపాయాన్ని వాహనదారులు వినియోగించుకోవాలి ....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు14 ప్రజా జ్యోతి:

జాతీయ రహదారుల సంస్థ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కల్పించిన వార్షిక పాస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జాతీయ రహదారుల సంస్థ మంచిర్యాల పి.ఐ.యు. డిప్యూటీ మేనేజర్ (టెక్) హర్షకుమార్ గుప్తా, అధికారులతో కలిసి వార్షిక పాస్ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుసుము 3 వేల రూపాయలతో 200 ఉచిత టోల్ ప్రవేశాల అనుమతి సదుపాయాన్ని జాతీయ రహదారుల సంస్థ విడుదల చేసిందని, దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేలపై వర్తించేలా ఈ నెల 15వ తేదీ నుండి అమల్లోకి రానుందని తెలిపారు. ఈ సదుపాయం సొంత వాహనాలకు ఎంతో ప్రయోజనకరమని, యాక్టివేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం కాలంలో 200 ట్రిప్పులు ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుందని, ఒక జత ఎంట్రీ, ఎగ్జిట్ ఒక ట్రిప్పుగా లెక్కించబడుతుందని, వాణిజ్యపరమైన వాహనాలకు ఈ సదుపాయం వర్తించదని తెలిపారు. ఈ వార్షిక పాస్ను రాజ్మార్గ్ యాత్ర మొబైల్ అప్లికేషన్, ఎన్.హెచ్.ఎ.ఐ. వెబ్సైట్లో పొందవచ్చని, ఫాస్ట్ టాగ్ ధృవీకరించబడిన తరువాత వార్షిక పాస్ పని చేస్తుందని, రుసుము చెల్లించిన 2 గంటల లోపు సంబంధిత రిజిస్టర్ పాస్ టాగ్ అమల్లోకి వస్తుందని, ఫాస్టా ఉన్న పాత బాలెన్స్ నూతన విధానాలకు వర్తింపజేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి - తహసిల్దార్ సతీష్




మందమర్రి , ఆగస్టు 14( ప్రజాజ్యోతి):

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించారని తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. మాజీ ఆర్మీ జవాన్, సింగరేణి ఏరియా ఎస్ అండ్ పి.సి ఉద్యోగి రాజేష్ పిహెల్వన్, రాణి పిహెల్వన్ దంపతులు రచించిన బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతా కీ గోద్ మే అనే రెండు పుస్తకాలను గురువారం తహశీల్దార్ సతీష్ కుమార్ కు బహుకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో 16 సంవత్సరాలు సేవలు అందించిన సమయంలో కార్గిల్ యుద్ధంలో రాజేష్ పాల్గొన్నారని అన్నారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, రాణి లక్ష్మీబాయి, దేశ సరిహద్దుల్లో సైనికుల చరిత్రలను పుస్తకం రూపంలో తెచ్చి అందరికీ స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు.

# దౌర్జన్యంగా జాతీయ జెండా గద్దెను కూల్చివేసిన వారి పై పోలీసులకు ఫిర్యాదు

జైపూర్:ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండల కేంద్రంలో జాతీయ జెండా గద్దె కూల్చివేత ఘటన కలకలం రేపింది. స్థానిక ఐకెపి కార్యాలయం సమీపంలోని తమ సంఘ భూమిలో జాతీయ జెండా ఎగరేయడానికి గద్దె ఏర్పాటు చేసిన జైపూర్ "వివో వెన్నెల" మహిళా సంఘ సభ్యులు, గోదావరిఖని చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా గద్దెను కూల్చివేశారని ఆరోపించారు.ఈ ఘటనపై మహిళా సంఘ సభ్యులు జైపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# మాకేమైనా అయితే, కన్నతల్లి గుండె ఆగేనా.. కుటుంబాలు ఏమవునో





ఆసిఫాబాద్: (ప్రజాజ్యోతి) ఆగస్టు14

ఆసిఫాబాద్ జిల్లాలో రోడ్లన్నీ కురుస్తున్న భారీ వర్షాలకు అగమ్యగోచరంగా మారుతున్నాయి. దీంతో ఆ రహదారులపై ప్రయాణించే ప్రజలు, పాదచారులు, వాహనదారులకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. కౌటాల మండలంలోని మొగడ్ దగడ్ ఆటో స్టాండ్ దగ్గర నుండి,తుండేటి వరకు పోయే రహదారి రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు పడి ఉన్నాయని వాహనదారులు తెలిపారు.నిత్యం గోతులు పడ్డ రహదారిపై అనేక వాహనాలు నడుస్తాయని,పాదచారులు, ప్రయాణికులు, స్కూల్ పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నామని ఆందోళన చెందుతున్నారు. అధికారులకు పలుమార్లు పరిస్థితిని విన్నవించిన పట్టించుకోకుండా ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రయాణికుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు వర్షాకాల విపత్తులో రహదారిపై అలుముకుని గోతులను అయిన పూడ్చాలని కోరుతున్నారు. లేదంటే గోతుల్లో వాహనాలు దొర్లుతున్నాయని,సగం వరకు వంగి పడిపోయే స్థితి వరకు పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రాణాలు పోతే గాని అధికారులు పట్టించుకోరా అన్నవిదంగా అధికారులు మౌనంగా ఉండటం ఇది సమంజసం కాదని, బాధిత ప్రజలు వాహనదారులు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి వర్షాకాలంలో గోతులు,చెడిపోయిన రహదారిపై తెల్లవారుజామున నుంచి మొదలుకుని రాత్రి వేళల్లో ప్రయాణించే టప్పుడు ఎక్కడ ఏమవుతుందోనని తమనే నమ్ముకుని గడప ముందు ఎదురుచూస్తున్న కుటుంబాలు గుర్తుకొస్తుయని కన్నీటి పర్యంతమవుతున్నారు.ఎందుకా ఈ ప్రయాణం అనుకుంటే పోయేదాకా ఇదే మార్గం కనుక రహదారి బాగు లేకపోతే ప్రయాణం జరగరాని సంఘటన జరిగితే కుటుంబాలు అనాథ అవుతాయని వాళ్ళని ఎవరు పోషిస్తారు.. అనేది భయమవుతుందని,స్థానికంగా నిత్యం ప్రయాణించే కుటుంబాల వాహనదారులు అల్లాడి పోతున్నారు. కడుపులో ఉన్నప్పుడు చిన్నగా అమ్మ కదిలితేనే కొడుకుకు ఇబ్బంది అవుతుందని కదలకుండా కనిపెంచితే పెద్దయ్యాక అలాంటి కన్నతల్లి బాగోగులు చూసుకునేవారని చెబుతోంది ఇలాంటి రహదారుల్లో ప్రమాదం జరిగితే ఆ తల్లి గుండె తట్టుకునేనా అనేది విపత్కర పరిస్థితులు అర్థమవుతున్నాయి. అధికారులు దయచూపి స్కూల్ పిల్లల భవిష్యత్తు, ప్రజల, వాహనదారులు ప్రాణాల, కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని రహదారికి తక్షణగా మరమ్మతులు చేయాలని స్థానికులు,ఇతరులు కోరుతున్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, ఖాళీ చేసి నివాసయోగ్యమైన ఇండ్లలోకి వెళ్లాలి: గజానంద్

(ప్రజాజ్యోతి) ఆసిఫాబాద్, ఆగస్టు14



ఆసిఫాబాద్: భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆసిఫాబాద్ పట్టణ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోవుటకు ఆస్కారం కలదని, ప్రజలు గమనించి శిథిలావస్థలో ఉన్న ఇండ్లు వెంటనే ఖాళీ చేసి నివాసయోగ్యమైన ఇండ్లలోకి వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ మీడియా ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచన మేరకు మరో రెండు నుంచి మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందందున్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, విద్యుత్ తీగలు, విద్యుత్ బోర్డులు , విద్యుత్ స్తంభాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.ప్రజలు ఏదైనా అత్యవసర సహాయం కోసం మున్సిపాలిటీలో రెస్క్యూ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర పరిస్థితులలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# 62 వేల మంది రిటైర్డ్ ఎంప్లాయిస్ కు రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్ ఇష్యూ చేశాము

**రీజినల్ కమిషనర్ హరి పచోరి**

**రీజినల్ కమిషనర్ ను కలిసిన సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

**భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం అగ్ర నాయకులు**

**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

గోదావరి రీజినల్ పరిధిలో మొత్తం 68 వేల మంది రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్ దారులు ఉండగా 62 వేల మందికి రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్ లను ఇష్యూ చేశామని గోదావరి ఖని రీజినల్ కమిషనర్ హరి పచోరి తెలిపారు . సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం అగ్ర నాయకులు రీజినల్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా కమిషనర్ వారికి వివరాలు తెలిపారు. మిగిలిన 6 వేల మందికి రెండు నెలల్లో వారి పిపిఓ ఆర్డర్స్ లను ఇష్యూ చేస్తామని కమిషనర్ హరి పచోరి తెలిపారు 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన పెన్షనర్స్ కి అందరికీ రివైజ్డ్ పెన్షన్ చెల్లించామని. అదేవిధంగా సిఎంపీ ఏఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్లో చూసుకునే అవకాశం కల్పించామని. నవంబర్ లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే సమయంలో సీఎంపిఎఫ్ అని మెన్షన్ చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ కమిషనర్ హరి పచోరి కోరారు. ఎస్బిఐ, ధన్బాద్ నోడల్ బ్యాంక్ ఒక స్పెషల్ బ్రాంచ్ ని కలిగి ఉండాలని సూచించారు. ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం సరి చేయాలని కోరారు. గోదావరిఖని సిఎంపీఎఫ్



కార్యాలయం ను సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి , ఇతర నాయకులతో కల్సి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, రీజినల్ కమిషనర్ హరి పచోరి , గోవర్ధన్ వారికి స్వాగతం తెలిపారు . పలు విషయాల పైన వారందరు చర్చించారు. తదుపరి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పులి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మండ రమాకాంత్ లు నూతనంగా ఎన్నుకోబడిన పదాధికారులను వారికి పరిచయం చేశారు. బొగ్గు గని కార్మికుల సీఎంపిఎఫ్ ఆన్లైన్ విషయం, పెన్షనర్స్ పిపిఓ విషయము, 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన కార్మికుల రివైజ్డ్ పెన్షన్ ల విషయాలపి చర్చించినట్లు బిఎంఎస్ నాయకులు, సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పులి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మండ రమాకాంత్ లు తెలిపారు.




# రాజకీయ నాయకులు చెప్పే భ్రమల మాటలను నమ్మవద్దు

**యువత గంజాయి మద్యం మత్తులో పడవద్దు**

**పోరుబాట చేయాలని హక్కులని సాధించుకోవాలి**

**ఆదివాసి యువతకు ఉద్యోగం ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారు**

**గిరిజన ప్రాంతాలకు రోడ్డు ఒర్రెలకి వాగులకి వంతెనలు నిర్మించాలి,**

**గిరిజన విద్యార్థులకు ప్రజలకు విద్యా వైద్యం అందించాలి**

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గొడిసెల కార్తీక్ జిల్లా కార్యదర్శి**

**(ప్రజాజ్యోతి) ఆసిఫాబాద్, ఆగస్టు14**

ఆసిఫాబాద్: ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం వారోత్సవాల ముగింపు సభ పద్మశాలి భవనాలు నందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీఏజిఎస్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ హాజరై మాట్లాడారు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదివాసిల ఐక్యతను చీల్చే ఆలోచనలో ఉందని ఆదివాసుల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తుందని ఆదివాసులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఉందని తెలిపారు. ఆదివాసుల సంస్కృతిని దెబ్బకొట్టే ఆలోచనలో హిందూ మతాన్ని ఆదివాసులలో నింపే ప్రయత్నం చేస్తుందని, ఇది ఆదివాసిల మనుగడకే పెను ప్రమాదమని అన్నారు.యువతకు ఉద్యోగాని ఇవ్వాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.ఆదివాసి ప్రాంతాలకు కనీసం బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.విద్య వైద్యం గిరిజన ప్రజలకు సరైన పద్ధతిలో అందడం లేదని,చాలామంది గర్భిణీ స్త్రీలు సరైన వైద్యం అందక మరణిస్తున్నారని పేర్కొన్నారు. దీనికి కారణం ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఆరోపించారు. గిరిజన ప్రాంత ప్రజలకు విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.మొన్న కురిసిన వర్షాలకి ఆదివాసి







ప్రాంతాలు ఉక్కిరిబిక్కిరి అయ్యాయని, రాకపోకలకు ఇబ్బందులు కలిగాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఆదివాసుల పైన ప్రేమ ఉంటే ఆదివాసి గిరిజన ప్రాంతాలలో రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలి కోరారు. విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగం విద్యార్థులకు,యువకులకు ప్రజలకు అందించాలని ప్రభుత్వాలను ప్రశ్నించారు. ప్రభుత్వాలు ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నాలని తిప్పుకొట్టాలని, తెలియజేశారు. రేపటి తరం యువతరమే అందుకని యువత గంజాయి మద్యం మత్తులో పడవద్దని రాజకీయ నాయకులు చెప్పే భ్రమల మాటలను నమ్మవద్దని యువతకి అవగాహనతో తెలియజేశారు.ప్రతి ఒక్క యువకుడు రాజకీయాలని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాబోయే తరాలు యువతే పాలించే విధంగా ఉండాలని యువతకి తెలియజేశారు. ప్రతి ఒక్క యువకుడు తమ ప్రాంతాలలో ఉన్న సమస్యలపై పాలకులని ప్రశ్నించాలని, ప్రభుత్వాలను నిలదీయాలని సమస్యలపై పోరుబాట చేయాలని హక్కులని సాధించుకోవాలని పలువురు నాయకులు తెలిపారు.

# నాడు 1947 ఆగస్టు 19 న స్వాతంత్ర వేడుకలు

**నేడూ 2025, ఆగస్టు 19 నే స్వాతంత్ర వేడుకలు**

**78 సంవత్సరాల తర్వాత వచ్చిన " ఈ విచిత్రం "**

**మంచిర్యాల, 14, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

నాడు 1947 ఆగస్టు 19... 2025, ఆగస్టు 19...నేడు మన దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకోబోతున్న 79 వ స్వాతంత్ర వేడుకలకు ఒక చిత్రము లేదా సిత్రం లేదా విశేషం అను కుందాము. అదేమిటంటే మన దేశానికి 1947 ఆగస్టు 19న స్వాతంత్ర దినోత్సవ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకొని స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను తలచుకున్నాము. అతిథి అప్పుడు ఉన్న క్యాలెండర్లో ఉన్నది. తిరిగి అదే తేదీ 78 సంవత్సరాల తర్వాత అనగా నేడు 2025, ఆగస్టు 19న వచ్చింది. కాబట్టి నేడు జరిగే స్వాతంత్ర వేడుకల సందర్భంగా ఈ తేదీని ప్రత్యేకత తేదీ గా భావిద్దాము. అలాగే నాడు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహనీయులను నేడు మనస్ఫూర్తిగా స్మరించుకుందాము .



# హద్దులు దాటుతున్న ఎరువులు - అడ్డుకున్న పోలీసులు



చెన్నూర్ ఆగష్టు 14(ప్రజాజ్యోతి)

నియోజకవర్గంలో ఏర్పడిన ఎరువుల కరువును ఆసరాగా చేసుకొని చెన్నూరు పట్టణానికి చెందిన ఓ ఎరువుల వ్యాపారి గుట్టుచప్పుడు కాకుండా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటుండగా గురువారం రోజున జాతీయ రహదారిపై పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఆ గుట్టు రట్టయింది. పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్ నిర్వాహకుడు ఓ బొలెరో వాహనంలో 62 ఎరువుల బస్తాలను అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తుండగా తమ సిబ్బంది పట్టుకున్నట్లు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా షాపు నిర్వాహకుడు బాపురెడ్డితో పాటు డ్రైవర్ గోగు రాజమల్లు పై కేసు నమోదు చేసి, బోలేరో వాహనంతో పాటు 62 ఎరువుల బస్తాలను సీజ్ చేసినట్లు సీఐ బన్సిలాల్ పేర్కొన్నారు. మండలంలో ఓపక్క ఎరువుల కరువు ఏర్పడి అన్నదాతలు అవస్థలు పడుతుంటే ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు అధికారుల కళ్ళు కప్పి ఎరువుల అక్రమ రవాణా నిర్వహిస్తూ సొమ్ము చేసుకోవడంపై మాత్రం అధికారులు కఠిన చర్యలు తీసుకొని, షాపు లైసెన్సు రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మోదీ మూడోసారి ప్రధాని అయినప్పుడే మాకు అనుమానాలు వచ్చాయి

మోదీ గెలుపుకు దొంగ ఓట్లే కారణమన్న జగ్గారెడ్డి

ఓట్ల చోరీపై పోరాడుతున్న రాహుల్ కు అందరూ మద్దతు ఇవ్వాలని విన్నపం

కాంగ్రెస్ పార్టీలో అందరూ దమ్మున్న నేతలే అని వ్యాఖ్య

హైదరాబాద్,

కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడానికి దొంగ ఓట్లే కారణమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో పని చేస్తోందని ఆరోపించారు. ఓట్ల చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీకి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. బీజేపీ, ఆరెస్సెస్ ఇచ్చిన స్క్రిప్ట్ ను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ చదువుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల ద్వారా దొంగ ఓట్లను సృష్టించారని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగం ఉండకూడదనేది బీజేపీ కుట్ర అని చెప్పారు. ఊహించని విధంగా మోదీ మూడోసారి ప్రధాని అయినప్పుడే తమకు అనుమానాలు వచ్చాయని జగ్గారెడ్డి అన్నారు. మారుమూల గ్రామాల్లో దొంగ ఓట్లను నమోదు చేయించి గెలిచేందుకు ప్రణాళికలు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ దమ్మున్నోళ్లమేనని, కోమటిరెడ్డి సోదరులు కూడా దమ్మున్నవాళ్లేనని అ న్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ స్క్రిప్ట్ చదవాలి కనుక ఆ పని చేశారని చెప్పారు. ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి అయినా బీజేపీ స్క్రిప్ట్ చదవాల్సిందేనని జగ్గారెడ్డి అన్నారు.

# కాగజ్ నగర్ కు తరలించిన సి.హెచ్.సిని జైనూర్ కు మార్చాలి

బిఅధికారులకు, చైర్మన్ వినతిపత్రం ఇచ్చిన ఆదివాసి నాయకులు

౹౹ జైనూర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)





ఆసిఫాబాదు జిల్లా కేంద్రంనుండి కాగజ్ నగర్ కు తరలించిన సి హెచ్ సి ప్రభుత్వ అసుపత్రిని జైనూర్ మండల కేంద్రనికి మార్చాలని కోరుతూ గురువారం ఆదివాసీ నాయకులు జైనూర్ తహసీల్దార్ బీర్షవ్ కు ,వ్యవసాయ మార్కేట్ కమిటి చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ కు వేరువేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు కనక యాదవరావు,ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆసిపాబాదు జిల్లా కేంద్రంలో ఉన్నా సి హెచ్ సి కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను కాగజ్ నగర్ కు తరలించడం పట్ల ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు జిల్లాఅధికారులు , ఇంచార్జీ మంత్రి వర్యులు,జుపల్లి కృష్ణారావు , ప్రత్యేక దృష్టి పెట్టి సి హెచ్ సి ని జైనూర్ మండల కేంద్రనికి మార్చాలని కోరారు, కాగజ్ నగర్ లో సిహెచ్ సి, ఈఎస్ఐ ఆసుపత్రులు,ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో ఉన్నప్పటికిని,మరో సిహెచ్ సి ఆసుపత్రిని అక్రమంగా కాగజ్ నగర్ కు తరలించారని వారు ఇచ్చిన వినతిపత్రలలో పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలైన జైనూర్, సిర్పూర్ (యు), లింగపూర్ ,కేరమెరి,నార్నూర్ మండలాలలో నిరు పేద గిరిజనులు ఎక్కువగా ఉన్నారని సరైన వైద్యం సదుపాయాలు లేక చిన్నపాటి రోగానికి గిరిజన ప్రజలు కిలో మీటర్లు ఆదిలాబాదు రిమ్స్ అసుపత్రికి ప్రయాణించి పోవల్సివస్తుందని,అత్య అవసరంరోడ్డుప్రమాదాలు ,గర్బని స్త్రీ ల ప్రసవకేసులను సైతం అంబులేన్స్ లో ఆదిలాబాద్ రిమ్స్ కు తీసుకోని పోతున్నా తరుణంలో మార్గమధ్యలో అనేక మంది గతంలో మరణించారని వారు ఇచ్చిన వినతి పత్రాల్లో వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నాణ్యమైన వైద్యం గిరిజనులకు అందలంటే కాగజ్ నగర్ లో తరలించిన కమ్యూనిటి సిహెచ్ సి ఆసుపత్రిని జైనూర్ కు మార్చాలని దానివలన డాక్టర్లు, నర్సులు ఇతర వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో పెరిగి ఇక్కడి ప్రాంత గిరిజన ప్రజానీకానికి పూర్తి స్థాయి వైద్యసేవలు అందుతయాని వారు కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన వైద్యానికి ప్రాధాన్యత కల్పించాలని వారు ప్రభుత్వని కోరారు. లేదంటే గిరిజన ప్రాంత ఆదివాసీలతో సిహెచ్ సి ఆసుపత్రి జైనూర్ కు మార్చే వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి .ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రసిడేంట్ %డ%మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యధవరావు. ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ %శ్రీ%కొమరం భీం జిల్లా అధ్యక్షులు ఆడ వేంకటేష్ ఆత్రం ఆనంద్ రావు సార్మెడి,కుంరం శ్యాంరావు మాజీ సర్పంచ్ , నాయకులు మెస్రం అంబాజీరావు,గేడం గోపిచంద్ ,అనక సూర్యారావు,కనక రాము,మడవి నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులకై అన్నదాతల వెతలు

## - నిమ్మకు నీరెత్తనట్లు నాయకులు, అధికారులు

ప్రజాజ్యోతి ఆగష్టు 14(చెన్నూరు)



యూరియా కోసం అన్నదాతలు బారులు తీరాల్సిన దుస్థితి చెన్నూరులో నెలకొంది. గత కొంత కాలంగా చెన్నూరు నియోజకవర్గంలో యూరియా కొరత ఏర్పడగా, గురువారం రోజున చెన్నూరు పాక్స్ సెంటరులో యూరియా అందుబాటులోకి రావడంతో యూరియా కోసం రైతులు ఉదయం నుండి సెంటరు వద్ద పడిగాపులు కాస్తూ, పాదరక్షలతో లైను ఏర్పాటు చేసి అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో నాయకులు, అధికారులు విఫలం అయ్యారని, ఎరువుల కొరతను ఆసరాగా చేసుకొని సంబంధిత అధికారులు కొందరు ప్రయివేట్ ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులకు కొమ్ము కాస్తున్నారని, అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నా చూసి చూడనట్లు వ్యవహారిస్తూ ప్రయివేట్ ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు రైతుల పట్ల చేస్తున్న దోపిడీలో అధికారులు భాగస్వాములు అవుతున్నారని, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని పదే పదే ప్రకటిస్తున్నప్పటికీ, సకాలంలో ఎరువులు మాత్రం రైతులకు అధికారులు అంధించకపోవడం షోచనీయం అని, ఇప్పటికైనా తమ పట్ల నిర్లక్ష్యాన్ని వీడి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రైతులకు సక్రమంగా ఎరువులు అందించేందుకు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

### మంత్రివర్యా రైతులపై వివక్ష వీడాలి

### - రెవెల్లి మహేష్, మాజీ కౌన్సిలర్ చెన్నూరు

రైతుల పట్ల వివక్ష వీడి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి త్వరగతిన ఎరువులు అందించాలి. గత కొద్ది రోజులుగా ఎరువుల కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. అయినా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలో కాస్తయినా చలనం లేదు. ఆయన పాలనలో విఫలం అయ్యారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగు పడదు అనే విషయాన్ని గమనించి ఇప్పటికైనా మంత్రి రైతులకు ఎరువులు అందించేందుకు కృషి చేయాలి. లేని పక్షంలో బీఆర్ఎస్ హయాంలో భారీ ఆందోళనలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల ముందు ఎండగట్టి రైతులకు ఎరువులు అందేలా చేస్తాం.

